# రోగ నిరోధక శక్తి బలహీనంగా ఉన్న వారందరి కోసం COVID-19 వ్యాక్సిన్ రెఫరెన్స్ గైడ్

Washington State Department of HEALTH

ఇమ్యునోకాంప్రమైజ్డ్‌గా లేదా రోగనిరోధక శక్తి బలహీనంగా ఉన్నవారికి COVID-19తో పాటు ఇతర అంటురోగాలు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది.

**క్రింద పేర్కొన్న ఆరోగ్య పరిస్థితులు ఏవైనా మీకు ఉంటే, మిమ్మల్ని రోగనిరోధక శక్తి మోస్తరు నుండి తీవ్రంగా బలహీనంగా ఉన్నవారిగా పరిగణిస్తారు. COVID-19 వ్యాక్సిన్ అదనపు డోసు నుండి మీరు ప్రయోజనం పొందవచ్చు.**

**ఈ కోవలోకి ఇలాంటివాళ్లు వస్తారు:**

- రక్త సంబంధిత ట్యూమర్లకు లేదా క్యాన్సర్లకు క్రియాశీల క్యాన్సర్ చికిత్స పొందుతున్నవారు
- అవయవ మార్పిడి చేయించుకొని, రోగనిరోధక వ్యవస్థని అణిచిపెట్టే ఔషధాలు తీసుకుంటున్నవారు
- గడిచిన 2 ఏళ్లలో మూలకణాల మార్పిడి చేయించుకున్నవారు లేదా రోగనిరోధక వ్యవస్థని అణిచిపెట్టడానికి ఔషధాలు తీసుకుంటున్నవారు
- ఒక మోస్తరు నుండి లేదా తీవ్రమైన ప్రాథమిక రోగనిరోధక శక్తి లోపం (DiGeorge సిండ్రోమ్, Wiskott-Aldrich సిండ్రోమ్ వంటివి) ఉన్నవారు
- బాగా ముదిరిపోయిన HIV ఇన్ఫెక్షన్ ఉన్నవారు లేదా దాని చికిత్స చేయించుకోనివాళ్లు
- రోగనిరోధక శక్తి ప్రతిస్పందనను అణిచివేయగల అధిక మోతాదు కార్టికోస్టెరాయిడ్‌లు లేదా ఇతర ఔషధాలతో క్రియాశీల చికిత్స పొందుతున్నవారు

రోగనిరోధక శక్తి బలహీనంగా ఉండే అన్నిరకాల పరిస్థితులు ఈ జాబితాలో లేవు కాబట్టి అదనపు డోసులు మీకు అవసరమో లేదో తెలుసుకోవడానికి దయచేసి మీ వైద్య ప్రొవైడర్‌తో మాట్లాడండి. మీ రోగనిరోధక శక్తి బలహీనంగా ఉంటే, COVID-19 నుండి రక్షణ కోసం మీరు ఎన్ని డోసులు పొందడానికి అర్హులో తెలుసుకోవడానికి క్రింది చార్ట్ చూడండి:

| మీరు ఇది తీసుకుని ఉంటే... | గతంలో వచ్చిన COVID-19 వ్యాక్సిన్లు వేయించుకున్నవాళ్లు | గతంలో వచ్చిన COVID-19 వ్యాక్సిన్లు ఏవీ వేయించుకోనివాళ్లు |
|---|---|---|
| **Moderna**<br>(6 నెలలు +) | **గతంలో 1 డోసు తీసుకున్నవారు:**<br>అప్‌డేట్ చేయబడిన 2023-2024 వ్యాక్సిన్ **2వ డోసును** 1వ డోసు తీసుకున్న 4 వారాల తర్వాత తీసుకోవాలి<br>అప్‌డేట్ చేయబడిన 2023-2024 వ్యాక్సిన్ **3వ డోసును**, 2వ డోసు తీసుకున్న 4 వారాల తర్వాత తీసుకోవాలి | **1వ డోసు:** అప్‌డేట్ చేయబడిన 2023-2024 వ్యాక్సిన్<br>**2వ డోసు:** 1వ డోసు తీసుకున్న 4 వారాల తర్వాత, అప్‌డేట్ చేయబడిన 2023-2024 వ్యాక్సిన్ తీసుకోవాలి<br>**3వ డోసు:** 2వ డోసు తీసుకున్న 4 వారాల తర్వాత, అప్‌డేట్ చేయబడిన 2023-2024 వ్యాక్సిన్ తీసుకోవాలి |
| | **2 లేదా అంతకంటే ఎక్కువ డోసులు తీసుకున్నవారు:**<br>అప్‌డేట్ చేయబడిన 2023-2024 వ్యాక్సిన్ **1 డోసును** చివరి డోసు తీసుకున్న 4 వారాల తర్వాత తీసుకోవాలి | |
| | **3 లేదా అంతకంటే ఎక్కువ డోసులు తీసుకున్నవారు:**<br>అప్‌డేట్ చేయబడిన 2023-2024 వ్యాక్సిన్ **1 డోసును** చివరి డోసు తీసుకున్న 8 వారాల తర్వాత తీసుకోవాలి | |
| **Pfizer**<br>(6 నెలలు +) | **గతంలో 1 డోసు తీసుకున్నవారు:**<br>అప్‌డేట్ చేయబడిన 2023-24 వ్యాక్సిన్ **2వ డోసును** 1వ డోసు తీసుకున్న 3 వారాల తర్వాత తీసుకోవాలి<br>అప్‌డేట్ చేయబడిన 2023-2024 వ్యాక్సిన్‌ను 3వ డోసుగా<br>6 నెలలు - 4 ఏళ్ల వయసు పిల్లలకు 2వ డోసు ఇచ్చిన 8 వారాల తర్వాత, ఆపై వయసు ఉన్నవాళ్లందరికీ 4 వారాల తర్వాత ఇవ్వాలి | **1వ డోసు:** అప్‌డేట్ చేయబడిన 2023-2024 వ్యాక్సిన్<br>**2వ డోసు:** 1వ డోసు తీసుకున్న 3-8 వారాల తర్వాత అప్‌డేట్ చేయబడిన 2023-2024 వ్యాక్సిన్‌ని తీసుకోవాలి<br>**3వ డోసు:** 6 నెలలు నుండి 4 ఏళ్ల పిల్లలకు 2వ డోసు తీసుకున్న కనీసం 8 వారాల తర్వాత, ఆపై వయస్సు ఉన్నవాళ్లందరికీ కనీసం 4 వారాల తర్వాత, అప్‌డేట్ చేయబడిన 2023-2024 వ్యాక్సిన్ ఇవ్వాలి |
| | **2 లేదా అంతకంటే ఎక్కువ డోసులు తీసుకున్నవారు:**<br>1 డోసు అప్‌డేట్ చేయబడిన 2023-2024 వ్యాక్సిన్ తీసుకోవాలి.<br>6 నెలలు - 4 ఏళ్ల వయసు పిల్లలకు 2వ డోసు ఇచ్చిన 8 వారాల తర్వాత, ఆపై వయసు ఉన్నవాళ్లందరికీ 4 వారాల తర్వాత ఇవ్వాలి | |
| | **3 లేదా అంతకంటే ఎక్కువ డోసులు:**<br>**1 డోసు** అప్‌డేట్ చేయబడిన 2023-2024 వ్యాక్సిన్ తీసుకోవాలి.<br>చివరి డోసు తీసుకున్న 8 వారాల తర్వాత | |
| **Novavax**<br>(12 ఏళ్లు+) | **గతంలో 1 లేదా ఎక్కువ డోసులు తీసుకున్నవారు:**<br>చివరి డోసు తీసుకున్న కనీసం 8 వారాల తర్వాత అప్‌డేట్ చేయబడిన 2023-2024 వ్యాక్సిన్ 1 డోసు తీసుకోవాలి | **1వ డోసు:** అప్‌డేట్ చేయబడిన వ్యాక్సిన్<br>**2వ డోసు:** 1వ డోసు తీసుకున్న 3 వారాల తర్వాత అప్‌డేట్ చేయబడిన వ్యాక్సిన్ తీసుకోవాలి |

## తరచుగా అడిగే ప్రశ్నలు

### ఎలాంటి వైద్యపరమైన సమస్యలు ఉంటే, COVID-19 కారణంగా మీరు తీవ్రమైన అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది?

క్రింద జాబితాలో ప్రస్తావించిన పరిస్థితులున్న ఏ వయస్సు వారైనా COVID-19 కారణంగా తీవ్రమైన అస్వస్థతకు గురయ్యే అవకాశం ఎక్కువగా ఉంది.

ప్రత్యేకించి, మీరు వృద్ధులైనా లేదా ఈ జాబితాలో పేర్కొన్న వాటితో సహా ఒకటికన్నా ఎక్కువ లేదా తీవ్రమైన ఆరోగ్య సమస్యలు ఉన్నవారైనా, COVID-19 నుండి రక్షణ కోసం COVID-19 వ్యాక్సిన్‌లు (ప్రాథమిక మరియు అదనపు డోసులు) మరియు ఇతర నివారణ చర్యలు తీసుకోవడం చాలా ముఖ్యం. COVID-19 కారణంగా, మిమ్మల్ని తీవ్రమైన అస్వస్థతకు గురిచేయగల అవకాశం ఎక్కువగా ఉన్న అన్ని పరిస్థితులు ఈ జాబితాలో చేర్చబడలేదు. ఇందులో ప్రస్తావించని పరిస్థితి మీకు ఉన్నట్లయితే, మీ పరిస్థితిని మెరుగ్గా అదుపులో ఉంచుకొని మిమ్మల్ని మీరు COVID-19 నుండి ఎలా రక్షించుకోవాలనే దాని గురించి మీ ఆరోగ్య సంరక్షణ ప్రొవైడర్‌తో మాట్లాడండి.

- క్యాన్సర్
- దీర్ఘకాలిక మూత్రపిండాల వ్యాధి
- దీర్ఘకాలిక కాలేయ వ్యాధి
- దీర్ఘకాలిక ఊపిరితిత్తుల వ్యాధులు
- డిమెన్షియా లేదా ఇతర నాడీ సంబంధిత పరిస్థితులు
- మధుమేహం (టైప్ 1 లేదా 2)
- డౌన్ సిండ్రోమ్
- గుండె సంబంధిత సమస్యలు
- HIV ఇన్ఫెక్షన్
- ఇమ్యునోకాంప్రమైజ్డ్ పరిస్థితి (రోగనిరోధక వ్యవస్థ బలహీనంగా ఉండడం)
- మానసిక ఆరోగ్య పరిస్థితులు
- బరువు ఎక్కువగా ఉండడం, ఊబకాయం
- గర్భధారణ
- సికెల్ సెల్ వ్యాధి లేదా తలసేమియా
- ప్రస్తుతం లేదా ఇంతకు ముందు పొగత్రాగే అలవాటు
- ఘన అవయవాల లేదా రక్త మూల కణాల మార్పిడి
- మెదడుకి రక్త ప్రసరణను ప్రభావితం చేసే స్ట్రోక్ లేదా సెరెబ్రోవ్యాస్కులర్ వ్యాధి
- మాదక ద్రవ్యాల వాడుక సంబంధిత రుగ్మతలు
- క్షయ

### ఒక మోస్తరు లేదా తీవ్రమైన ఇమ్యునోకాంప్రమైజ్డ్ పరిస్థితి ఉన్నవాళ్లు ఈ డోసులు పొందాలంటే డాక్టర్ నోట్/ప్రిస్క్రిప్షన్ లేదా ఇతర డాక్యుమెంటేషన్ లాంటివి అవసరమా?

లేదు, వ్యాక్సిన్లు వేసే ఏ ప్రదేశంలోనైనా వారు తమ స్వీయ-గుర్తింపును అందించడం ద్వారా, అన్ని డోసులు పొందవచ్చు. దీనివల్ల, ఇలాంటివాళ్లు వ్యాక్సిన్లు వేసుకోవడానికి ఎలాంటి అదనపు అడ్డంకులు ఉండవు. ఇమ్యునోకాంప్రమైజ్డ్ వ్యక్తులకు వారి నిర్దిష్ట వైద్యపరమైన పరిస్థితి గురించి ఏవైనా ప్రశ్నలు ఉన్నట్లయితే, తాము అదనపు డోసు తీసుకోవడం సరైనదో కాదో అనే విషయం గురించి తమ ఆరోగ్య సంరక్షణ ప్రొవైడర్‌తో చర్చించవచ్చు.

### వ్యాక్సిన్ కోసం నేను డబ్బు చెల్లించాలా?

COVID-19 మహమ్మారి సమయంలో, US ఫెడరల్ ప్రభుత్వం అన్ని రకాల COVID-19 వ్యాక్సిన్‌లు కొనుగోలు చేయడంతో పాటు వాటిని కోరుకునే ప్రతిఒక్కరికీ ఉచితంగా అందించింది. ప్రస్తుతం, COVID-19 ప్రజా ఆరోగ్య అత్యవసర పరిస్థితి ముగిసిపోయింది కాబట్టి, ఇతర వ్యాక్సిన్‌ల విషయంలో అనుసరిస్తున్న విధానాన్నే COVID-19 వ్యాక్సిన్‌ల విషయంలోనూ అనుసరిస్తారు. అంటే, ఆ వ్యాక్సిన్లను క్లినిక్‌లు మరియు ఆసుపత్రులు కొనుగోలు చేస్తాయి.

ఇతర వ్యాక్సిన్లలాగే, COVID-19 వ్యాక్సిన్లు కూడా చాలావరకు ఇన్సూరెన్స్ ప్లాన్‌ల ద్వారా కవర్ చేయబడవచ్చు. Vaccines for Children (వ్యాక్సిన్స్ ఫర్ చిల్డ్రన్) కార్యక్రమం ద్వారా, వాషింగ్టన్ రాష్ట్రంలోని పిల్లలందరికీ వారి 19వ పుట్టినరోజు వరకు COVID-19 వ్యాక్సిన్లు ఉచితంగా అందుబాటులో ఉంటాయి. వయోజనులకు హెల్త్ ఇన్సూరెన్స్ లేకపోతే లేదా వారి ప్లాన్‌లో వ్యాక్సిన్‌కు కవరేజీ లేకపోతే, వ్యాక్సిన్లు వేయించుకోవడానికి అయ్యే ఖర్చులను భరించడానికి సహాయపడే కార్యక్రమాలు కూడా అందుబాటులో ఉన్నాయి. Bridge access program (బ్రిడ్జ్ యాక్సెస్ ప్రోగ్రామ్) అనేది ఆరోగ్య బీమా లేని 19 ఏళ్లు ఆపైబడినవారికి మరియు అన్ని COVID-19 ఖర్చులను కవర్ చేయని ఇన్సూరెన్స్ కలిగిన వయోజనులకు అప్‌డేట్ చేయబడిన 2023-2024 COVID-19 వ్యాక్సిన్లను ఎలాంటి ఖర్చు లేకుండా డిసెంబర్ 2024 వరకు ఉచితంగా అందిస్తుంది. ఈ కార్యక్రమంలో భాగం వహించే ఫార్మసీ ఎక్కడ ఉందో తెలుసుకోవడానికి www.vaccines.gov చూడండి.

**మరిన్ని ప్రశ్నలు ఉన్నాయా? సందర్శించండి: VaccinateWA.org**

Washington State Department of HEALTH

DOH 825-064 CS December 2023 Telugu

ఈ పత్రాన్ని మరొక ఫార్మాట్‌లో అభ్యర్థించడానికి, 1-800-525-0127 కు కాల్ చేయండి. బధిరులైన లేదా వినికిడి లోపం ఉన్న వినియోగదారులు, దయచేసి 711 (Washington Relay) కు కాల్ చేయండి లేదా doh.information@doh.wa.gov కు ఇమెయిల్ పంపండి.